## రైలు కింద పడి ఒకరి మృతి

సిర్పూర్(టీ), అక్టోబర్ 25 : సిర్పూర్(టీ) – మాకిడి రైల్వేస్టేషన్ మధ్య నవేగాం గ్రామ సమీపంలోని రైలు పట్టాలపై గుర్తు తెలియని మృతదేహం లభ్యమైనట్లు బుధవారం జీఆర్పీ హెడ్ కానిస్టేబుల్ సురేశ్‌గౌడ్ తెలిపారు. నవేగాంసమీపంలో మంచిర్యాల నుంచి బల్హార్షా వైపు వెళ్లే గు ర్తు తెలియని రైలు కింద పడి మృతి చెందినట్లు తెలిపాడు.

నమస్తే తెలంగాణ CLASSIFIED

**WANTED**

★ రామకృష్ణ గ్రూప్ (TS & AP No. 1) Hyd., VJA. శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల సేవకు ఇంటి/వంట పని, బేబీకేర్ కొరకు వర్కర్లు (M/F) కావలెను. భో+వ+జీతం: 15-21 వేలు. ఏజెంట్లకు కమీషన్: 5,000/-. Ph: 9281452833, 6281208600.
NT-320535

**NAME CHANGED**

★ I,DHANUSHRI SHINDE (Old name) W/o.SHINDE DATHATRI R/o.H.No. 3-53, Pardi khurd,kubeer Mandal, Nirmal Dist.I have Changed my name as SHINDE DHANASREE W/o. SHINDE DATHATRI (New Name)
NTK-316047

★ I,POREDDY LAKSHMA REDDY (Old name) R/o. Flat No. 103, Thirumala Residency, Behinde HP Petrol Bank, CCC Corner, Naspur Mandal,Mancherial Dist .I have Changed my name as LAXMAREDDY POREDDY S/o POREDDY MALLAREDDY (New Name).
NTK-316046

**DOCUMENT MISSING**

I,Asuri Padma w/o late Asuri Srinivas, H.No.1-3-165/2 , AN REDDY Colony , Nirmal District, Plot No 95 Survey No 623 Nirmal , Have lost original document No 308/2010 .while I was going to Indranagar to AN Reddy Colony on Auto, if anyone found me Please inform me at the above address , Contact No .90142 11112

**గమనిక**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన

నమస్తే తెలంగాణ

క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం

4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే

ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే

3+1 స్కీం కలదు

ప్రకటనల విభాగం...

GST 5% వర్తించును

మంచిర్యాల: 91827 77676, ఆసిఫాబాద్: 91827 77679

నిర్మల్: 91827 77671, 91827 77677

# ఓటింగ్ యంత్రాలపై అవగాహన కలిగి ఉండాలి

- **కలెక్టర్ బొర్కడే హేమంత్ సహదేవరావు**

ఆసిఫాబాద్ టౌన్,అక్టోబర్ 25: అసెంబ్లీ నియోజకవర్గ ఎన్నికల నిర్వహణలో సెక్టార్ అధికారుల పాత్ర అతి ముఖ్యమైనదని, ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉంటూ విధులను బాధ్యతాయుతంగా నిర్వహించాలని, ఈవిఎం లపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని కలెక్టర్ బోర్కడే హేమంత్ సహదేవరావు అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని సమీకృత కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో మాస్టర్ ట్రైనర్లతో సెక్టార్ అధికారులకు ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమానికి జిల్లా అదనపు కలెక్టర్ దాసరి వేణుతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగాకలెక్టర్ మాట్లాడుతూ.. ఎన్నికలు సజావుగా జరగడంలో సెక్టోరల్ అధికారుల పాత్ర కీలకమైనదని, సెక్టార్ అధికారి తమ పరిధిలోని పోలింగ్ కేంద్రా ల్లో మౌలిక వసతులు కల్పించాలని, ఈవీఎం, వీవీ ప్యాట్లు, హ్యాండ్ బుక్, పోలింగ్ కేంద్రాలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని సూచించారు. బ్యాలెట్ యూనిట్లు, కంట్రోల్ యూనిట్లు, వీవీ ప్యాట్లను పోలింగ్ కేంద్రాలలో అమర్చడం, మాక్ పోలింగ్ నిర్వహణపై పూర్తి అవగాహన కలిగి ఉండాలన్నారు. హ్యాండ్ బుక్ లోని ప్రతి అంశాన్ని తెలుసుకొని ఉండాలని తెలిపారు. ఎన్నికల విధులు నిర్వహించేందుకు వచ్చేసి సిబ్బందికి ఎన్నికల రోజున తగిన సూచనలు అందించాలని తెలిపారు. ఎన్నికల ముందు రోజు ఎన్నికల సామగ్రి పంపిణీ, సిబ్బంది తరలింపు, ఎన్నికల రోజున తమకు కేటాయించిన రూట్ పరిధిలో శాంతిభద్రతలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా తహసీల్దార్లు, పోలీస్ అధికారులతో సమన్వయం చేసుకుంటూ ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా కృషి చేయాలని తెలిపారు. ఈవీఎంలలో సమస్య తలెత్తితే రిజర్వు ఈవీఎంలు అందుబాటులో ఉంచాలని తెలిపారు. ఏమైనా అనుమానాలు ఉన్నట్లయితే శిక్షకులతో నివృత్తి చేసుకోవాలన్నారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ఎన్నికలు ప్రశాంతంగా, సజావుగా జరిగేందుకు కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో మాస్టర్ ట్రైనర్లు, సెక్టార్ అధికారులు, ఎన్నికల విభాగం అధికారులు పాల్గొన్నారు.



ఈవీఎం, వీవీ ప్యాట్లను మాస్టర్ ట్రైనర్లతో కలిసి పరిశీలిస్తున్న కలెక్టర్ బోర్కడే హేమంత్ సహదేవరావు

# నగదు, మద్యం పట్టివేత

బెల్లంపల్లిరూరల్, అక్టోబర్ 25: బెల్లంపల్లి పట్టణంలోని కాంటా ప్రాంతంలో బుధవారం వాహనాల తనిఖీ నిర్వహిస్తుండగా ఎలాంటి ఆధారాలు లేకుండా పెద్ద మొత్తంలో నగదు కలిగి ఉన్న చిన్నబూద గ్రామానికి చెందిన బియ్యాల సత్తయ్య వద్ద రూ .3 లక్షలు స్వాధీనం చేసుకున్నట్లు వన్‌టౌన్ సీఐ బన్సీలాల్ తెలిపారు. నగదును సీజ్ చేసి ఎఫ్ ఎస్‌టి టీం సభ్యులకు అప్పగించినట్లు తెలిపారు. ఎవరైనా సరైన ఆధారాలు లేకుండా పెద్ద మొత్తంలో నగదు కలిగి ఉన్నా, రవాణా చేసినా పట్టుకొని సీజ్ చేస్తామని సీఐ హెచ్చరించారు.

బెల్లంపల్లిరూరల్, అక్టోబర్ 25:బెల్లంపల్లి పట్టణంలోని రాంనగర్ ప్రాంతంలో బుధవారం రాత్రి లక్ష్మిప్రసన్న అనే మహిళ ఇంట్లో తనిఖీ చేసి 16 మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్నట్లు వన్‌టౌన్ సీఐ బన్సీలాల్ తెలిపారు.

కోటపల్లి, అక్టోబర్ 25 : మండలంలోని రాపనపల్లి గ్రామం సమీపంలోని అంతరాష్ట్ర వంతెన్న వద్ద నిర్వహిస్తున్న తనిఖీల్లో ఎలాంటి ధ్రువీకరణ పత్రాలు లేకుండా తీసుకెళ్తున్న రూ.2లక్షల నగదును బుధవారం సాయంత్రం స్వాధీనం చేసుకున్నట్లు కోటపల్లి ఎస్ఐ సురేశ్ తెలిపారు.

కాగజ్‌నగర్, అక్టోబర్ 25: అక్రమ మద్యం రవాణా కేసులో ఒకరికి కోర్టు రిమాండ్ విధించినట్లు కాగజ్‌నగర్ ఎక్సైజ్ సీఐ మంగమ్మ బుధవారం తెలిపారు. ఆమె తెలిపిన ప్రకారం.. ఢీల్లీ నుంచి వైజాగ్ వెళ్తున్న ఆంధ్రప్రదేశ్ ఎక్స్‌ప్రెస్ రైలులో జీఆర్‌పీఎఫ్, ఆర్‌పీఎఫ్, టాస్క్‌ఫోర్స్ అధికారులతో సంయుక్తంగా తనిఖీలు నిర్వహించినట్లు పేర్కొన్నారు. ఈ తనిఖీల్లో రమణమూర్తి వద్ద 52 మద్యం సీసాలు లభించినట్లు తెలపారు. మద్యాన్ని స్వాధీనం చేసుకొని నిందితుడిని కోర్టులో హాజరు పర్చడంతో కోర్టు నిందితుడికి రిమాండ్ విధించినట్లు చెప్పారు.



కాగజ్‌నగర్: స్వాధీనం చేసుకున్న మద్యం, నిందితుడిని చూపుతున్న పోలీసులు

# కాంగ్రెస్‌లో లీడర్ల కుమ్ములాట

- **సోషల్ మీడియా సాక్షిగా విమర్శలు**

మంచిర్యాలటౌన్, అక్టోబర్ 25: మంచిర్యాల కాంగ్రెస్ పార్టీలో గల్లీ లీడర్ల మధ్య కుమ్ములాటలు మొదలయ్యాయి. అంతర్గతంగా ఉన్న విబేధాలు రచ్చకెక్కుతున్నాయి. కాంగ్రెస్ మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు పెంట రజిత భర్త, పెంట రమేశ్, పట్టణాధ్యక్షుడు తూముల నరేశ్‌ను ఉద్దేశించి పెట్టిన స్టేటస్ ఇప్పుడు ఆ పార్టీ నాయకుల్లో చర్చనీయాంశమవుతున్నది. అరే బిడ్డా.. నిన్ను వదిలిపెట్ట,. నువ్వు సారును ఓడగొట్టేందు కు వచ్చావ్, అది అందరికీ తెలుసు అంటూ వా ట్సప్ స్టేటస్ పెట్టుకోవడం పార్టీ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. ఇంతకుముందే వీరిరువురి మధ్య విభేదాలు ఉండేవని ప్రచారం జరుగుతున్నది. బీఆర్‌ఎస్‌లో పనిచేసిన తూముల నరేశ్ రెండేళ్ల క్రితం కాంగ్రెస్‌లో చేరారు. అయితే బీఆర్‌ఎస్ నాయకులతో ఇంకా సత్సంబంధాలు ఉన్నాయని కాంగ్రెస్ నాయకులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ఈనేపథ్యంలోనే పెంట రమేశ్, తూ ముల నరేశ్‌కు మధ్య వివాదం ముదిరినట్లు తెలుస్తోంది.




పెంటరమేశ్ పెట్టుకున్న వాట్సప్ స్టేటస్‌లు

# సినీ, టీవీ కళాకారులకు ఉచిత వర్క్ షాప్

ఆసిఫాబాద్ టౌన్,అక్టోబర్ 25: నవజ్యోతి సాంస్కృతిక సంస్థ ఆసిఫాబాద్ ఆధ్వర్యంలో ఈనెల 29న ఆదివారం ఉదయం 11 గంటలకు జిల్లా కేంద్రంలోని శ్రీ చైతన్య డిగ్రీ కళాశాలలో చలనచిత్ర, టీవీ రంగాల్లో స్థిరపడాలనుకుంటున్న ఔత్సాహి కులైన కళాకారులు, రచయితలు, సాంకేతిక నిపుణులకు ఉచిత వర్క్ షాప్ ను నిర్వహించనున్నట్లు సంస్థ అధ్యక్ష, కార్యదర్శులు ధర్మపురి వెంకటేశ్వర్లు, సాయిని రాజశేఖర్ తెలిపారు. సినీ, బుల్లితెర రచయిత, నటుడు, దర్శక, నిర్మాత,13 నంది అవార్డులు తీసుకున్న తెలుగు టెలివిజన్ ఫెడరేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు శ్రీనాగబాల సురేశ్ కుమార్ గారి ప్రత్యక్ష పర్యవేక్షణలో శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఈ శిక్షణ శిబిరంలో యువ దర్శకుడు మానస్ పాల్గొంటారని తెలిపారు. శిక్షణ పొందాలనుకున్న కళాకారులు, రచయితలు సాంకేతిక నిపుణులు తమ పేర్లను దిగువ పేర్కొన్న సెల్ 9866 645822, 8639877657, 949091 8014, 8555086389ను సంప్రదించాలన్నారు

# క్రిటికల్ కేసులపై ప్రత్యేక దృష్టి సారించాలి

- **జిల్లా వైద్య,ఆరోగ్య అధికారి తుకారాం భట్**

బెజ్జూర్, అక్టోబర్ 25 : సర్కారు దవాఖానల్లోనే సుఖ ప్రసవాలు జరిగేలా చూస్తూ క్రిటికల్ కేసులపై ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా వైద్య, ఆరోగ్య అధికారి తుకారాం భట్ అన్నారు. బుధవారం ఆయన మండల కేంద్రంలోని సర్కారు దవాఖానను తనిఖీ చేసిన సందర్భంగా సిబ్బందికి పలు సూచనలు సలహాలు ఇచ్చారు. సబ్ సెంటర్‌లలో గర్భిణులకు ప్రతి వారం, నెలా మెడికల్ చెకప్ చేస్తూ చివరికి కేసులు క్రిటికల్‌గా మారడంలో లోపాలు ఎక్కడున్నాయనే కోణంలో సిబ్బందికి సూచనలు ఇచ్చారు. ఇందుకోసం డెలవరి కంటే ముందు డెలివరి తర్వాత చేసే ప్రతి చికిత్సలకు సంబంధించిన వివరాలను నమోదు చేసుకోవాలని సూచించారు. రెఫర్ చేసిన ప్రతీ కేసుకు సంబంధించిన చికిత్సల వివరాలను నమోదు చేసి ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేయాలని సూచించారు. దవాఖానలో తగినంత సిబ్బంది లేదని అడుగగా ఓపీ ఏఎన్ఎం ఒకరిని, స్టాఫ్ నర్సు ఒకరిని నియమించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. సిబ్బంది స్థానికంగా ఉంటూ సేవలు అందించాలన్నారు. ఏఎన్ఎంలు, సూపర్‌వేజర్లతో ప్రతి నెల సమావేశాలు ఏర్పాటు చేసి రిపోర్ట్‌లను సేకరించాలని వైద్యాధికారి అవినాశ్‌ను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఫార్మాసిస్ట్ అయేషా తబస్సూం, ఎల్‌టీ దిలీప్ కుమార్, స్టాఫ్ నర్సులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



సిబ్బందిని వివరాలు అడిగి తెలుసుకుంటున్న జిల్లా వైద్య, ఆరోగ్య అధికారి తుకారాం భట్